బొజ్జ గణపతికి వీడ్కోలు



తిలక్‌నగర్‌లో యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణపతికి పూజలు చేసినఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో గణనాథులకు స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ యాకర అమృత



కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి సతీమణి కావ్యకిషన్‌రెడ్డిని సత్కరించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు



బర్కత్‌పురలో గణనాథులకు స్వాగతం పలుకుతున్న జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు



చిక్కడపల్లి పృథ్వి అపార్ట్‌మెంట్స్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ పూజలో అసోసియేషన్ సభ్యులు ఉమాదేవి, గీత, యజ్ఞశ్రీ తదితరులు

ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనాలు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలలో గణేశ్ నిమజ్జన వేడుకలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరిగాయి. రెండు నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన మండపాల నిర్వాహకులు తమ వినాయకులను భజాభజంత్రీలు, పూణె బ్యాండ్, ప్యాడ్ బ్యాండ్ పాటలు, వివిధ కళా రూపాల్లో వేషధారణలు, డీజే పాటలతో నృత్యాలు చేస్తూ నిమజ్జన సాగర్‌కు తరలించారు. అంబర్‌పేటకు చెందిన 8 అడుగులలోపు విగ్రహాలను ఆలీకేఫ్ చౌరస్తా నుంచి ఎన్టీపీ రోడ్డులో జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన నీటి కొలనులో నిమజ్జనం చేశారు. 8 అడుగులపై గల విగ్రహాలను నిమజ్జనం కోసం హుస్సేన్‌సాగర్‌కు తరలించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని 5 అడుగులలోపు గణపతి విగ్రహాలను ఎన్టీఆర్ స్టేడియంలో జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన నీటి కొలనులో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. నిమజ్జనం తిలకించేందుకు ప్రజలు వందల సంఖ్యలో తరలివచ్చారు.

గణనాథులకు స్వాగతం...

చిక్కడపల్లి, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల్లో పూజలందుకొని గంగమ్మ ఒడికి చేరుకునేందుకు నగర వ్యాప్తంగా గణనాథులు తరలారు. గణనాథులకు స్వాగతం పలికేందుకు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ వినయ్‌కుమార్‌తో కలిసి ఉత్సవ సమితి సభ్యులు తరలివెళ్లారు.

గాంధీనగర్ డివిజన్‌లో

చిక్కడపల్లి, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో మహాత్మాయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 51వ సారి వినాయక మండపం ఏర్పాటు చేశారు. సంస్థ వ్యవస్థాపక సభ్యులు ఎమ్మెన్ శ్రీనివాసరావు, డా.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆనాటి నుంచి వరుసగా మండపం ఏర్పాటు చేస్తున్నారు. ఈసారి ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన వినాయకుడు ఘనంగా నిమజ్జనానికి తరలాడు.

గోల్నాక, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): నిమజ్జనానికి తరలివెళ్లుతున్న గణనాథులకు స్వాగతం పలికేందుకు అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద అంబర్‌పేట నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేదికను ఏర్పాటు చేసి గణనాథులకు స్వాగతం పలుకుతూ శోభాయాత్రను తిలకించడానికి వచ్చిన ప్రజలకు పులిహోర, భోజనాలు, స్వీటు, పూరిలను వైశ్య సంఘం నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక ఛైర్మన్ రాంచందర్ గుప్తా, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనానికి తరలివెళ్తున్న చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడు



చంద్రపురి కాలనీలోని యువేరా హైట్స్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన గణపతికి పూజలు చేసి నిమజ్జనంలో పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు



అంబర్‌పేట ఛే నంబర్ వద్ద భక్తులకు పులిహోర, భోజనాలు, పంపిణీ చేసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



టీఆర్‌టీ కాలనీలోని వినాయకుడిని దర్శించుకున్న కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తదితరులు



అంబర్‌పేట బూర్జుగల్లీలోని హనుమాన్ దేవాలయం వద్ద వినాయకుడికి పల్లకి సేవ నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ పద్మావతిడీపీరెడ్డి, తదితరులు



బాపూజీనగర్‌లో గణనాథుడికి పూజలు నిర్వహించిన ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్



చప్పల్‌బజార్‌లో వివిధ అకారాల గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, రమేష్‌యాదవ్ తదితరులు



నల్లకుంట నర్సింహబస్తీలో జవహర్‌లాల్ గణేశ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడిని నిజామాబాద్‌లోని పోచంపాడు ప్రాజెక్టుకు తరలిస్తున్న నిర్వాహకులు లక్ష్మణ్, శ్రీనివాస్, బుచ్చయ్య, ఓంప్రకాష్, సత్తయ్య, రాజు, కిట్టు, సంజయ్



గణేశ్ నిమజ్జనంలో భాగంగా విద్యానగర్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లే నాయిని నర్సింహారెడ్డి స్మారక స్టీల్ బ్రిడ్జిపై మంగళవారం ట్రాఫిక్ పోలీసులు రాకపోకలను నిషేధించిన దృశ్యం

లడ్డూ వేలం పాట



భోలక్‌పూర్ హౌస్ వద్ద సిద్ది వినాయక భగత్‌సింగ్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను షణ్ముఖభాను రూ. 5.70 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు



రాంనగర్‌లోని త్రిష యూత్ అసోసియేషన్ మండపంలో గణపతి లడ్డూను రూ. 5.35 లక్షలకు వేలం పాటలో సొంతం చేసుకున్న సోమా అఖిల్



అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో గణనాథుడి లడ్డూను రూ. 3.63 లక్షలకు సొంతం చేసుకున్న అనుపటి శ్రీనివాస్‌రెడ్డి



ముషీరాబాద్‌లో శక్తియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూను లక్ష రూపాయలకు వరంగల్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగరాజు వేలం పాటలో దక్కించుకున్నారు.



బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని స్వామిదయానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను రూ. 81 వేలకు సొంతం చేసుకున్న సుదరి శివ



విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తున్న తెలంగాణ బీసీ జాగృతి నేతలు

ఘనంగా విశ్వకర్మ జయంతి

గోల్నాక, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో మంగళవారం అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తా సమీపంలోని న్యూ అంబేడ్కర్‌నగర్‌లో ఉన్న మేదర భవన్‌లో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి కొబ్బరకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. తెలంగాణ బీసీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు కె.మురళీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బోయపల్లి లింగంగౌడ్, ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్‌రావు, కార్యదర్శి పోలోజ్ వేణుగోపాల్‌చారి, తెలుగు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీధర్, వైబుచ్చిరెడ్డి, అంబర్‌పేట నియోజకవర్గం విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు నాగారం బాస్కర్‌చారి తదితరులు పాల్గొని విశ్వకర్మకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ విశ్వంలో చేతి వృత్తులను సృష్టించిన ప్రధాత అని అన్నారు. విశ్వకర్మ చేతివృత్తుల వారికి స్ఫూర్తిదాత అన్నారు.

విశ్వకర్మలు అన్ని రంగాల్లో రాణించాలి

రాంనగర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): విశ్వకర్మలు అన్ని రంగాల్లో రాణించాలని రాంనగర్ కార్పొరేటర్ కె. రవిచారి సూచించారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని మదర్ డెయిరీ పార్కులో విశ్వకర్మ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విశ్వకర్మ కులస్థులకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో వారికి వాటా కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విశ్వకర్మలను మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు బి. రవీందర్‌చారి, సుధాకర్‌చారి, జానాచారి, వివేక్‌చారి, నర్సింగ్‌చారి, కిరణ్‌చారి తదితరులు పాల్గొన్నారు.



పీడీఎస్‌యూ కార్యాలయం వద్ద నిరసనలో నేతలు

తెలంగాణకు విమోచనం కాదు-విద్రోహమే

- **పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు**

నల్లకుంట, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబర్ 17 విలీనం కాదు, విమోచన కాదు, తెలంగాణకు ముమ్మాటికీ విద్రోహమేనని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మంద నవీన్ అధ్యక్షతన తెలంగాణ విద్రోహ నిరసన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట అమరవీరుల వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశంలో హిందూ మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించినప్పుడు మాత్రమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు నిజమైన నివాళులర్పించిన వాళ్లమవుతాయని అన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్, ఓయూ నాయకులు నవీన్, కె. రూప్సీ, యశ్వంత్, సంతోష్, శ్రీరామ్, వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

లైబ్రరీలో ప్రజాపాలన దినోత్సవం

చిక్కడపల్లి, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో నిర్వహించారు. హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి పళని కదిరవన్ ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో మహానుభావుల త్యాగఫలితంగానే తెలంగాణ ఏర్పడిందన్నారు. హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరు పద్మజ, తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అయోధ్య, సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్-1 గ్రంథపాలకురాలు చంద్రకళ, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది, టెక్నికల్ సెక్షన్ ఉద్యోగులు, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.



జాతీయజెండాకు వందనం చేస్తున్న పలని కదిరవన్, పద్మజ

ఉద్యమకారులను వాడుకుని వదిలేసిన బీఆర్‌ఎస్

- **జేఏసీ ఛైర్మన్ సుల్తాన్‌యాదగిరి**

రాంనగర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులను వాడుకుని వదిలేసిన పార్టీ బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఛైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులు జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లిలోని కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరులకు నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేసినప్పటికీ పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఉద్యమకారులకు అన్ని రంగాలలో అన్యాయం చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు ప్రఫుల్ రాంరెడ్డి, చంద్రన్న ప్రసాద్, గంటి చంద్రుడు, సాయిలు, వేణుగోపాల్‌రావు, డోలక్ యాదగిరి, ఏ.యాదగిరి, వెంకటస్వామి, రాజయ్య, అరుణ, వెంకటలక్ష్మి, తుల్జారెడ్డి, హరిప్రసాద్, శంకర్‌రావు, సునీత, మంజరి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఛైర్మన్ సుల్తాన్ యాదగిరి తదితరులు



నింబోలిఅడ్డాలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తదితరులు



బర్కత్‌పురలోని నగర కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు, మాజీ మంత్రి సి. కృష్ణాయాదవ్ తదితరులు

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

ముషీరాబాద్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో నిజాం హయాంలో రజాకారులు అత్యంత గోరంగా హిందూవులపై దాడులు, అత్యాచారాలు చేశారని ఈ ఘటనలు దేశ చరిత్రలోనే అత్యంత దారుణమైనవని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ముషీరాబాద్‌లోని శివాలయం చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది యోధుల పోరాటంతో నిజాం, రజాకారుల పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ రమేష్ రాం, ముషీరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బద్రి నారాయణ, నాయకులు సదానంద్ ముదిరాజ్, సత్యనారాయణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

ముషీరాబాద్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): బోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ముప్పిడి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెన్ శ్రీనివాస్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాపాలన పేరిట తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. బీజేపీ తెలంగాణ విమోచన దినోత్సవం పేరిట ప్రజలను మభ్యపెడుతుందని, అభివృద్ధికి సహకరించడం లేదని ధ్వజమెత్తారు.



శివాలయం చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్, జమాల్‌పురి నందు



రంగానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన శ్రీనివాస్‌రావు



అక్కినేని, భానుమతి పురస్కారాలను బహూకరిస్తున్న సుజాతగుప్తా

అక్కినేని, భానుమతి పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): కళానిలయం ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ప్రముఖ సినీనటులు భానుమతి, అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సంగీత విద్వాంసురాలు కోవెల శాంత, సినీనటుడు కాదంబరి కిరణ్‌కుమార్‌లకు పురస్కారాలను తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కె.సుజాతగుప్తా బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు చిత్రపరిశ్రమలో తొలితరం నటులు భానుమతి, నాగేశ్వర రావు అన్నారు. కార్యక్రమంలో వంశీ రామరాజు, అమెరికాకు చెందిన మన్మోహన్, సురేందర్, మురళీధర్, ఎంవీ రావు, పుష్ప, రేవతి, శ్రీదేవి, అనురాధ, ప్రదీప్, చంద్ర మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అనంతపద్మనాభస్వామి వ్రతం

చిక్కడపల్లి, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రీ అనంతపద్మనాభస్వామి వ్రతం కనులపండువగా జరిగింది. కల్యాణం సందర్భంగా ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి. రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు శ్రీనాథ్‌గౌడ్, ఈవో రామాంజనేయులు పర్యవేక్షణలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు నారాయణాచారి కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. అనంతరం అన్నదానం చేశారు.



అనంతపద్మనాభస్వామివ్రతం నిర్వహిస్తున్న శ్రీనాథ్ దంపతులు